యువజన సాధికారతకు...

# రూ. 50వేల కోట్లతో ప్రత్యేక పథకం

● అమలుకు ప్రత్యేక మంత్రిత్వశాఖ ● ప్రతి యేటా డీఎస్సీ

● రాజకీయాల్లోను 40% అవకాశాలు..

● ఇదీ తెదేపా 'యువగర్జన' ముసాయిదా

**హైదరాబాద్, న్యూస్‌టుడే:** తెలుగుదేశం పార్టీ గుంటూరులో బుధవారం నిర్వహించనున్న యువగర్జనలో తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే యువత కోసం ఏయే కార్యక్రమాలు చేపట్టనుందనే విషయాలను వెల్ల డిస్తూ ఒక ముసాయిదాను విడుదల చేయాలని నిర్ణయించింది. గ్రామీణ, పట్టణ యువతను దృష్టిలో పెట్టుకొని దీన్ని రూపొందించారు. దీంట్లో ప్రధా నంగా 'ఎస్' స్కీం పేరుతో యువజన సాధికారత కోసం పథకాన్ని రూపొం దించారు. ప్రభుత్వం ప్రతి సంవత్సరం రూ.5వేల కోట్ల చొప్పున అయిదేళ్లలో రూ.25వేల కోట్లను కేటాయిస్తుంది. వీటికితోడుగా బ్యాంకులు ఏటా రూ.5వేల కోట్ల చొప్పున అయిదేళ్లలో రూ. 25వేల కోట్లు ఇస్తాయి. మొత్తం రూ.50 వేల కోట్లను యువజన సాధికారత కోసం వెచ్చిస్తారు. బ్యాంకులు ఇచ్చే రుణమొ త్తానికి కేవలం రూ.10 పైసలు మాత్రమే వడ్డీ ఉంటుంది. ఈ పథకాన్ని అమలు చేయడానికి ప్రత్యేకంగా ఒక మంత్రిత్వశాఖను ఏర్పాటు చేస్తామని ముసాయిదాలో పేర్కొన్నట్లు తెలిసింది. దీంతోపాటు యువతకు పార్టీలో 40 శాతం రాజకీయ అవకాశాలు ఇస్తామని కూడా చెప్పబోతున్నారు. భవిష్యత్ రాజకీయాలు యువతవేనని, యువత కోసం అన్ని అవకాశాలు కల్పిస్తామని హామీ ఇవ్వనున్నారు. వీటితోపాటు ఇప్పటి వరకు ఉన్న బ్యాక్‌లాగ్ పోస్టుల న్నింటినీ భర్తీచేయడంతోపాటు కీలకమైన ఉపాధ్యాయ పోస్టులను ప్రతి సంవ త్సరం డీఎస్సీ నిర్వహించి భర్తీ చేస్తామని హామీ ఇవ్వనున్నారు. నిరుద్యోగ యువతకు గతంలో 'మీకోసం' యాత్రలో ఇచ్చిన హామీ మేరకు రూ.వెయ్యి నిరుద్యోగ భృతి, వికలాంగులకు రూ.వెయ్యి పింఛను ఇస్తామని పునరుద్ఘా టించే అవకాశం ఉంది. ఇక ముఖ్యమంత్రి యువశక్తి పథకం కింద గతంలో రుణాలు తీసుకున్నవారందరికీ రుణమాఫీ చేయడంతోపాటు కొత్తగా యువ తకు ఉపాధి కోసం 50 శాతం రాయితీపై రుణాలు మంజూరు చేస్తారు. ప్రతి మండలంలో యువజన అభివృద్ధి కేంద్రాల(యూత్ గ్రోత్ సెంటర్ల)ను ఏర్పాటు చేసి యువతీయువకులకు అవసరమైన సహాయాన్ని అందిస్తారు. ప్రతి నియోజకవర్గ కేంద్రంలో స్వామి రామానందతీర్థ ఇన్‌స్టిట్యూట్‌ల తరహా లోనే శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేస్తామని తెదేపా యువతకు హామీ ఇవ్వ నుంది. వీటన్నింటితోపాటు విద్యకోసం ప్రత్యేక కేటాయింపులు చేస్తామని, అగ్రకులాల్లో ఆర్థికంగా వెనుకబడ్డవారి కోసం ఉచిత విద్యనందిస్తామని హామీ ఇవ్వాలని నిర్ణయించారు. యువతకు ఏం చేయాలన్నదానిపై మరికొన్ని అంశా లను కూడా జోడించారు. వీటన్నింటిని గుంటూరు వేదికపై ప్రకటిస్తారు.